## పుబ్బ నక్షత్రము (పూర్వఫల్గు ణి)

పుబ్బ నక్షత్రము 4 పాదములు సింహ రాశియందు 13 భాల 20 లిప్తల నుంచి 26 భాగాల 40 లిప్తల వరకు ఉండును.

మొదటి పాదము 13. 20 నుంచి 16. 40 - మో

రెండవ పాదము 16. 40 నుంచి 20. 00 - టా

మూడవ పాదము 20. 00 నుంచి 23. 20 - టీ

నాలుగవ పాదము 23. 20 నుంచి 26. 40 - టు

1. జనన సమయమున దశాధిపతి : శుక్ర దశ 20 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : రవి
3. నక్షత్ర గణము : మనుష్య గణము
4. నాడి : మధ్య నాడి
5. యోని : మూషిక
6. రజ్జు: కటి
7. నక్షత్రము: అపసవ్య
8. జాతి : స్త్రీ
9. ప్రవృత్తి : రాజస
10. స్థి తి పిత్త
11. జప సంఖ్య : 20, 000
12. నవధాన్యాలు: బొబ్బర్లు
13. ముఖము: అధో
14. ఇష్ట దేవత: లక్ష్మి
15. అదృష్ట నక్షత్రము: కృత్తిక
16. వ్యతిరేక నక్షత్రము: ఉత్తరాభాద్ర
17. వేద నక్షత్రము: ఉత్తరాభాద్ర
18. వృక్షము: మోదుగ
19. పక్షి : పెద్ద పక్షి

sakalapoojalu

20. అదృష్ట దిశ తూర్పు

21. అదృష్ట వారము: మంగళవారము

22. అదృష్ట రంగు: ఎరుపు

23. ఉంగరపు రాయి : కెంపు

24. వర్ణం : బ్రాహ్మణ

25. అనుకూల నక్షత్రములు: కృత్తిక, మృగశిర, పునర్వసు, మఖ, విశాఖ,ఉత్తరాషాడ, ధనిష్ఠ, పూర్వాభాద్ర

26. ప్రతికూల నక్షత్రములు: పుష్యమి, ఆశ్లేష హస్త, అనూరాధ, జ్యేష్ట, ఉత్తరాభాద్ర, రేవతి

27. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష: షణ్ముఖి

## పుబ్బ నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

ఏ పాదములో జన్మించినాను సామాన్య దోషము. పుబ్బ నక్షత్రము నందు జన్మించిన వారు వ్యవహార దక్షతగల వారు ఆదర్శప్రాయులు, రాజ్యాంగ మందు గణిత శాస్త్రమందు అభిమానులు, సులభముగా ఉద్రేకము నోన్దినాను త్వరగా చల్లబదెదరు , ఎంతటి కార్యమయినాను సాధింప సమర్థులు, ఇతరులతో ఏకీభవించ కున్నను వారికి సహాయము చేయుదురు, ధనార్జన యందు ఆశ తక్కువ, అసూయాపరులు, జీవితములో శక్తికి మించిన సమస్యలు ఎదుర్కొన వలసి వచ్చును, వీరికి స్థిరత్వము తక్కువ, అశాంతి కలిగి సదా చరింతురు, జీవితమూ చివరి భాగమున మార్పు కలుగును, తల్లి తండ్రులు ధన వంతులు కాని వారిలో భిన్నాభిప్రాయములు ఉండును, గౌరవముతో వ్యవహరించెదరు, వృత్తి యందు కష్టములు ఎదుర్కొన వలసి వచ్చును. స్త్రీలు అయినచో నిష్కర్షగాను మరియు వివరముగాను మాటలాడుదురు, ఎదుటి వారిని మాటలతో వశపరచు కొందురు , గౌరవ ప్రదమైన వృత్తి యందు రానింతురు . వీరికి బాల్యములో కొంత వరకు సుఖమయ జీవితము గడుస్తుంది ఆటంకము లేకుండా విద్యాభ్యాసము కొనసాగుతుంది. రాశ్యాధిపతి సూర్యుడు, గణము మానవ గణము. లౌక్యము, అధికారము కలగలసి ప్రవర్తిస్తారు సౌమ్యత కలిగి ఉన్నా ఇతరులకు మనసులో అయినా తల వంచరు. సమయానుకూలముగా ప్రవర్తించె కారణముగా అధికారులుగా రాణిస్తారు ఉద్యోగ వ్యాపారాలలో ఇతరులకు తల వంచలేరు కనుక పై అధికారులతో సహకరించి ముందుకు పోలేరు. సౌమ్యులే అయినా గమ్భిరత కలిగి ఉంటారు. ఇతరుల అభిప్రాయాలను ఖాతరు చేయరు. ఎవరు ఎమనుకున్నా లక్ష్య పెట్టరు. సమాజానికి వ్యతిరేకులు కాదు కాని సమాజ స్పృహ ఉండదు. దానధర్మాలు, అన్నదాన సత్రములు, విద్యాదానము చెస్తారు సివిలు కెసులను ఎదుర్కొంటారు. స్వయంకృతాపరాధము వలన తాను శ్రమిమ్చి సాధిమ్చిన దానిని పైరి వర్గానికి ధారపోస్తారు స్నేహితుల ఉచ్చు నుండి కోద్దరు

జీవితకాలము వరకు బయట పడలేరు. బయట కనిపించె జీవితము కాక రహస్య జీవితము వెరుగా ఉంటుంది. సన్నిహితులు, కుటుంబ సభ్యులు కూడా వీరి లోపాలాను ఎదురుగా చెప్ప లేరు. ఆర్థిక పురోగతి బాగుంటుంది. అన్య భాషలు సైతము అనర్గళంగా మాట్లా డగలరు తమ జీవన శైలికి భిన్నముగా సమ్మా నాన్ని వేరు రంగాలలో ప్రోత్సహిస్తా రు సమాజములో చురుకైన పాత్ర పోషిస్తా రు దేస విదేశాలలో పేరు తెచ్చుకుంటారు. విదేశాలలో మిమ్చ్చి పరిచయాలు ఉంటాయి. వీరి జీవితము స్నేహానికి అంకితము. వీరవిద్యలలో రాణిస్తా రు వదూవరులకు పుబ్బ ఏక నక్షత్రము మధ్యమము , వదూవరులకు నక్షత్రములు మధ్య నాడి యైనను దోషము లేదు, పుబ్బ నక్షత్రము నందు జన్మించిన స్త్రీకిఉత్తరాభాద్ర యందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.

Sakalapoojalu